బతుకమ్మ చీరల పంపిణీలో వివాదం

కాంగ్రెస్ శ్రేణులకు మహిళలకు మధ్య వాగ్వాదం

వాయిస్ టుడే ములుగు జిల్లా ప్రతినిధి: మంగపేట మండలంలో మహిళలకు కాంగ్రెస్ నాయకులకు మధ్య బతుకమ్మ చీరల పంపిణీ నేపథ్యంలో వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రభుత్వ అధిష్టానం నిర్ణయం మేరకు కేవలం మహిళా సంఘాల గ్రూపులో ఉన్న మహిళలకు మాత్రమే బతుకమ్మ చీరల పంపిణీ చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయం గా ప్రకటించినట్టు స్థానిక కాంగ్రెస్ లీడర్లు పేర్కొన్నట్టు విశ్వసనీయ సమాచారం. అయితే పలు గ్రామాల్లో ఉన్నటువంటి బతుకమ్మ లాడే యువతులు, 60 సంవత్సరాలు నిండిన వృద్ధ మహిళలు బతుకమ్మ చీరల కోసం గ్రామ పంచాయితీ ముందు బారులు తీరి మాకు ఎందుకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయరంటూ? గ్రామ కార్యదర్శులపై వాగ్వాదానికి దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టాన తీర్మానం మేరకై కేవలం మహిళా సంఘంలో గ్రూపు సభ్యులకు మాత్రమే బతుకమ్మ చీరల పంపిణీ చేయమంటున్నారని సమాధానం ఇచ్చారు. అంతటితో కోపొద్రేకులైన మహిళలు ప్రభుత్వం పై వ్యతిరేక నినాదాలతో కెసిఆర్ ఏ ఉంటే ఇటువంటి పరిస్థితి నెలకొనేది కాదని తీవ్ర మనస్థాపానికి గురి అయ్యి భావోద్వేగా పదజాలంతో వాగ్వాదానికి దిగారు.

ప్రభుత్వ తీరుని ఖండిస్తున్నాం

మహిళలలో విష బీజాలు నాటుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

ఎంబడి నవీన్ బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జి

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ముమ్మాటికి తప్పుడు నిర్ణయం ప్రభుత్వం ఇవ్వదలుచుకుంటే అందరి మహిళలకు సమన్యాయంగా బతుకమ్మ చీరల పంపిణీ సజావుగా చేయాల్సి ఉండాలి. కానీ మహిళల మధ్యనే చిచ్చుపెట్టే విధంగా ప్రభుత్వ వ్యవహరించడం అందులోనూ గ్రామపంచాయతీ అధికారులను ఇందులో బాధ్యులను చేసి వారి చేత బతుకమ్మ చీరల పంపిణీ చేయడం వలన గ్రామపంచాయతీ అధికారులపై మహిళలకు ఒక అభద్రత భావం ఏర్పడింది , కేవలం కాంగ్రెస్ ఓటర్లకు మాత్రమే బతుకమ్మ చీరల పంపిణీ జరుగుతుందనే నానుడి ప్రజల్లో ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాల పరిధిలోను, గ్రామాలలో మహిళలందరూ ఓట్లేస్తేనే కదా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది మరి అలాంటప్పుడు కేవలం మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే బతుకమ్మ చీరల పంపిణీ చేయడం ఎంతవరకు కరెక్ట్? అని బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జి మంగపేట వెంబడి నవీన్ ప్రశ్నించారు ఇటువంటి చర్యలకు పాల్పడితే భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. మహిళలనే సమానంగా చూడలేని ఈ ప్రభుత్వం సమర్థవంతమైన ప్రజా పాలనను ఎలా అందిస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. చేతనైతే మహిళా మణులందరికీ నాణ్యమైన చీరల పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నలపలేని రేవంత్ రెడ్డి వెంటనే ఆయన పదవికి రాజీనామా చేస్తే ప్రజలు వారికి నచ్చిన వారిని ఎన్నుకుంటారు అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్టీ కులమత వ్యత్యాసం చూడకుండా ఎన్నో రకాల పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే ప్రయత్నం చేస్తుందని ఎంతోమంది పేద ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాల వలన లబ్ధి పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి బాధ్యతలను సమాజం లో అన్ని వర్గాల ప్రజలను సమాన దృక్పథంతో చూడాలని ఆయన అన్నారు.

ముగ్గురు వ్యక్తులు అరెస్టు..

మూడున్నర లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం..

ఏలూరు, జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో ఇళ్లల్లోని విలువైన వస్తువులు,ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తున్న పాత నేరస్తులు ముగ్గురుని పోలీసులు అరెస్టు చేశారు.జంగారెడ్డిగూడెం పట్టణంలో ఎస్సై జబీర్ వారి సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదం గా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా పట్టణ పరిసర ప్రాంతాలలో ఇళ్లలో విలువైన వస్తువులు , ద్విచక్ర వాహనాలు అపహరిస్తున్న పాత నేరస్తులుగా గుర్తించారు. ఈ వివరాలను జంగారెడ్డిగూడెం పోలీస్స్టేషన్లో జంగారెడ్డిగూడెం పట్టణ డిఎస్పి రవిచంద్ర సోమవారం సాయంత్రం మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా అరెస్టు చేసిన వారి వద్ద నుంచి లక్ష 14 వేలు విలువైన 17.600 మిల్లీ గ్రాముల బంగారం, 11,000 రూపాయల విలువైన 123 గ్రాముల వెండి,25,000 రూపాయల విలువైన టివి , ఫోన్, రెండు లక్షల విలువైన ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ సుమారు మూడున్నర లక్ష రూపాయలుగా తెలిపారు. కేసులో నేరస్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి సొత్తు రికవరీ చేసినందుకు క్రైమ్ పార్టీ ఏఎస్ఐ సంపత్ , రాజేంద్ర , సత్యనారాయణ, రాజశేఖర్ లను డి.ఎస్.పి రవిచంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

యాదగిరిగుట్ట పద్మశాలి అన్నదాన సత్రంలో మిరియాల లక్ష్మీ బృందం ఘనంగా బతుకమ్మ సంబరాలు

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట పద్మశాలి అన్నదాన సత్రం లో మిరియాల లక్ష్మీ బృందం ఆధ్వర్యంలోబతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.సాంప్రదాయ మహిళా మణులు అందంగా తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి అందరు కలిసి బతుకమ్మను పెట్టి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి మహిళలు ఈ తొమ్మిది రోజులు ఎంతో సంతోషంగా ఉంటామని తెలిపారు.

గ్రామపంచాయతీ కార్మికుల గత 4 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని CITU డిమాండ్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 7 : నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఉదయం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు అనంతరం మాట్లాడుతూ సిఐటియు నిర్మల్ జిల్లా కార్యదర్శి గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొమ్మెన సురేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు పండగ పూట పస్తులు ఉండాలా లేక పండగ సంతోషంగా జరుపుకోవాలని అంటే మీరు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి అని వారు తెలపడం జరిగింది.అదేవిధంగా మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అదే విధంగా ఇంకా గ్రామపంచాయతీ కార్మికులు ఎన్ని రోజులకి పర్మినెంట్ కి నోచుకుంటారని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎన్ నరసయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ ,జిల్లా సహాయ కార్యదర్శి నవీన్, నాయకులు పోశెట్టి లింగన్న నరసయ్య రాజేందర్, సాయన్న తదితరులు పాల్గొన్నారు

యూట్యూబర్స్‌ల సమస్యను పరిష్కరించాలి జిల్లా కలెక్టర్‌కి వినతి

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 7: జిల్లా కలెక్టర్ కు నిర్మల్ యూట్యూబర్ జిల్లా కలెక్టర్కు ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు మారుతున్న కాలానికి అనుకూలంగా మీడియా రంగానికి తమదైన రీతిలో సేవలందిస్తున్న సోషల్ మీడియా యూట్యూబర్స్ కు తగిన విధంగా ప్రాధాన్యతనిస్తూ గుర్తింపు కార్డులను జారీ చేయాలని కోరుతూ నిర్మల్ జిల్లా యూట్యూబర్స్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ దేశంలోని ఇతర రాష్ట్రాలలో సోషల్ మీడియా యూట్యూబర్స్ ప్రతినిధులకు తగిన విధంగా ప్రభుత్వాలు ప్రాధాన్యతనిస్తూ సెటిలైట్ చానల్స్, ప్రధాన పత్రికల ప్రతినిధులకు ఇచ్చే అన్ని రకాల గుర్తింపు కార్డులతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ఫలాలు యూట్యూబ్లో కూడా పొందేలా ఉత్తర్వులను జారీ చేసి ఆదుకుంటున్నదని చెప్పారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా యూట్యూబర్స్ కు తగిన విధంగా ప్రాధాన్యతనిచ్చి భవిష్యత్తు భద్రతను కల్పించడంతోపాటు ప్రభుత్వం పాత్రికేయులకు కల్పిస్తున్న రాయితీ పథకాలు సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వాములు చేయాలని కోరారు.

ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం

విస్తృతంగా ప్రచారం చేసిన బిజెపి నాయకులు

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 8: నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం బైంసా మండలం వాటోలి గ్రామంలో పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ జాబితా లో పేరు నమోదు చేసుకునే కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ,జిల్లా అధ్యక్షుడు అంజి కుమార్ రెడ్డి , ముధోల్ శాసనసభ్యుడు పవర్ రామారావు పటేల్ సూచన మేరకు గ్రామంలో ఉన్నటువంటి పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించే కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి నిర్మల్ జిల్లా భాజపా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2021 సంవత్సరము ముందు డిగ్రీలు పూర్తి చేసుకున్నటువంటి ప్రతి ఒక్క పట్టబద్రులు తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో వచ్చిన వెంటనే లక్షల ఉద్యోగాలు ప్రకటిస్తామని జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని అదేవిధంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీలు ఇస్తూ అధికారంలో రావడం జరిగినది ఇప్పటివరకు ఏ ఒక్క నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇచ్చిన దాఖలాలు లేవు, అందుకే తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని అదేవిధంగా నిరుద్యోగ భృతి ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టభద్రులు ఓటరు నమోదు కార్యక్రమ మండల ఇంచార్జ్ ఆకాష్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ సచిన్, సీనియర్ నాయకులు గంగాధర్ అడ్వకేట్ గణేష్, జగత్ పటేల్ , సాయినాథ్ ,దత్తు పటేల్, రవి, రమేష్ పటేల్, నాగేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు

అలరించిన మహిళల కూచిపూడి భరతనాట్యం

మక్తల్ అక్టోబర్ 07 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత అన్నపూర్ణ దేవి అలంకరణలో అర్చకులు గురాచారి వారు అద్భుతంగా అలంకరణ చేశారు, అనంతరం కలిసి పూజ, నవ దుర్గ పూజ, అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు, సాయంత్రం బతుకమ్మ, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆర్యవైశ్య మహిళలు అమ్మవారు,భక్తి పాటలతో భరతనాట్యం చేశారు, వచ్చిన భక్తులు మహిళల భరత నాట్యం, చిన్నారుల నృత్యాలు అందరిని అలరించాయి, అనంతరం భరతనాట్యం చేసిన మహిళలు తమ గురువులు క్లాసికల్ డాన్స్ మాస్టర్ హారతి మేడం కు, భరతనాట్య మాస్టర్ కీర్తి కి సన్మానం చేశారు, అనంతరం అమ్మవారి పల్లకి సేవ, వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం, చిన్నారులు, పెద్దలు,మక్తల్ పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సపాయి కార్మికులకు బట్టల పంపిణి చేసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ వాయిస్ టుడే: సంగారెడ్డి జిల్లా నా రా య ు ణ ఖే డ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో నారాయణఖేడ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్ రావు ఆధ్వర్యంలో దసరా కానుకగా గ్రామ సపాయి కార్మికులకు ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా బట్టల పంపిణి చేయటం జరిగింది.

ప్రజల సమస్యపై పలు రంగాల అధికారులపై అగ్రహించిన ఎమ్మెల్యే

ఈ సందర్భంగా విద్యుత్ సమస్య పై అధికారులతో చరవాణిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో లోఓల్టేజ్ సమస్యను పరిష్కారించే దిశగా వారం రోజులలో పూర్తిచేయాలని అధికారులును అగ్రహించారు. తడ్కల్ నారాయణఖేడ్ ప్రధాన రహదారిపై గ్రామానికి సమీపంలో మురికి కాలువ రోడ్డుపై ఏరై పారుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా స్టానికి గ్రామ పంచాయితీ అధికారికి తక్షణమే పార్టీల ప్రమేయం లేకుండా చట్ట బద్ధతతో ప్రవహించే మురికి నీళ్లను రోడ్డుపైన ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని అదేశించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ పండరినాథ్ రావు పాటిల్, పెద్ద మల్లారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, బాలప్ప పటేల్, డాక్టర్ హమీద్, బాబు సాబ్, మనోహర్, కృష్ణారెడ్డి, మారుతి పటేల్,జైపాల్ రెడ్డి,ఆకుల రాములు గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ పట్టణంలో ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభించిన మంత్రి పొన్నం

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 8 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్ధిపేట జిల్లాహుస్నాబాద్ పట్టణంలోని నాగారం రోడ్డులో శ్రీ ఆదర్శ ఎంటర్ ప్రైజెస్ ఎలక్ట్రిక్ బైక్ షో రూం ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్. అనంతరం ఎలక్ట్రిక్ బైక్ కీ అందుకొని శ్రీ ఆదర్శ ఎంటర్ ప్రైజెస్ ఎలక్ట్రిక్ బైక్ షో యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్..

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 8 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో హుస్నాబాద్ బస్సు డిపో రోడ్డులో శ్రీ భవాని స్వయం సహాయక సంఘం వారు ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. క్యాంటీన్ లోని వివిధ రకాల వంటకాలను రుచి చూసిన మంత్రి పొన్నం ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా ఆర్థిక స్వావలంబన జరగాలని,ప్రతి మున్సిపల్ , ప్రభుత్వ కార్యాలయాలు అనేక ప్రాంతాల్లో మహిళా సంఘాల ద్వారా ఇందిరా శక్తి క్యాంటీన్ కు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ క్యాంటీన్లకు ఎలాంటి వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వడం జరుగుతుందని,ప్రజల అవసరాలకు అనుగుణంగా మంచి నాణ్యమైన ఆహారం అందించడం జరుగుతుందని, రుచికరమైన ఆహారపదార్థాలు అందించే విధంగా మహిళా సంఘాలు శ్రమపడి , ఆర్థికంగా ఎదిగేలా తినడానికి సంబంధించిన అవసరాలు తీర్చే విధంగా ఈ క్యాంటీన్ లో ఉపయోగపడాలని మహిళా క్యాంటీన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న,వైస్ చైర్మన్ ఐలేని అనిత ,మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నేతలు , ఆర్డీవో , మున్సిపల్ కమిషనర్ ,ఎమ్మార్వో , ఇతర అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

ఈనెల 9న మంత్రి నాదెండ్ల రాక

కాపవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న మంత్రి



కొవ్వూరు, అక్టోబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం కాపవరం గ్రామంలో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు.అక్టోబర్ 9 బుధవారం సాయంత్రం 4.00 గంతలకు తూర్పుగోదావరి జిల్లా కాపవరం గ్రామంలోని రైతు సేవా కేంద్రం లో ఏర్పాటుచేసిన ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించనున్నట్లు పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ టి రాధిక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మంత్రులు కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు రైతులు పాల్గొంటారని తెలిపారు..

సీసీ కెమెరాల ఉపయోగాలను ప్రజలకు అవగాహన కల్పించాలి

కైకలూరు రూరల్ సీఐ రవికుమార్..

కైకలూరులోగ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శుల సమావేశం..

కైకలూరు, అక్టోబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) గ్రామ సంరక్షణ కార్యదర్శులు సీసీటీవీ కెమెరాల ఉపయోగాలను ప్రజలకు అవగాహన కల్పించాలని కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్ పేర్కొన్నారు. కైకలూరు టౌన్,రూరల్ పరిధిలో పనిచేస్తున్న 40 మంది గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ సీసీ కెమెరాలు ఉన్నాయో, అలాగే వాటి పనితీరును మహిళా సంరక్షణ కార్యదర్శి పరిశీలించాలన్నారు.ఒక సీసీటీవీ ఉంటే ఆ ఇంటికి పదిమంది పోలీస్ కానిస్టేబుల్ రక్షణగా ఉన్నట్లేనని అన్నారు. దసరా దీపావళి సెలవులకు సొంత ఊర్లకు వెళ్ళే వారి వివరాలను గ్రామ సంరక్షణ కార్యదర్శులు తెలుసుకొని పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలన్నారు. అలాగే గ్రామాలలో గ్రామ మహిళా సమరక్షణ కార్యదర్శులు పండగ రోజులలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలను గాని లేదా అశ్లీల నృత్యాలను గాని నిర్వహించే వారి సమాచారాన్ని పోలీస్ స్టేషన్ అధికారికి తెలియజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు ముందుగా సమాచారాన్ని సేకరించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గమనిస్తూ ముందస్తు సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. గ్రామాలలో ఏదైనా చిన్న సమస్య తల ఎత్తిన వెంటనే అధికారులకు తెలియజేసి అవి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడవలసిన ముఖ్యమైన బాధ్యత గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు పై ఉందన్నారు.